सत्यमेव जयते

Goverment Of India

# ఆత్మనిర్భర్ భారత్ 3.0

**2020 నవంబరు 12**

**ఆర్థిక మంత్రిత్వ శాఖ**

# ఆర్థిక వ్యవస్థ పరిస్థితి – బలంగా తిరిగి పూర్వస్థితికి

- **10 లక్షలకుపైగాగల చురుకైన కోవిడ్ కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టి 4.89 లక్షలకు చేరిక; నమోదిత కేసులలో మరణాల సగటు (సీఎఫ్ఆర్) 1.47 శాతానికి పరిమితం**
- **కాంపోజిట్ పర్చేజ్ మేనేజర్స్ సూచీ (పిఎంఐ)** సెప్టెంబరులో 54.6 కాగా, అక్టోబరులో **58.9కి పెరిగి సుమారు తొమ్మిదేళ్ల ఉత్పత్తిలో బలమైన పెరుగుదలను నమోదు చేసింది.**
- అక్టోబరులో **ఇంధన వినియోగ వృద్ధి 12 శాతం YOY పెరుగుదల నమోదైంది.**
- అక్టోబరులో **జీఎస్టీ వసూళ్లు** రూ.1.55 లక్షల కోట్లు కాగా **10 శాతం YoY** పెరుగుదల నమోదైంది.
- **రోజువారీ రైల్వే సరుకు రవాణా టన్నేజీ వృద్ధి 20 శాతం YoY** కాగా, మునుపటి వారంలో 12 శాతంగా ఉంది.
- 2020 అక్టోబర్ 23న **బ్యాంక్ క్రెడిట్** YOY వృద్ధి **5.1** శాతం మేర మెరుగుపడింది.
- మార్కెట్లు అత్యున్నత రికార్డు స్థాయికి చేరగా, రికార్డుస్థాయి మార్కెట్ మూలధనీకరణ, సానుకూల ఎఫ్‌డీఐల నికర పెట్టుబడులతోపాటు విదేశీమారక ద్రవ్య నిల్వలు 560 బిలియన్ అమెరికా డాలర్ల స్థాయికి పెరిగాయి.
- **దేశంలోకి ఎఫ్‌డీఐల ప్రవాహం** ఏప్రిల్-ఆగస్టు మధ్య 35.37 బిలియన్ డాలర్లు కాగా, **YoY 13 శాతం వృద్ధి**
- **భారత ఆర్థిక వ్యవస్థ 2020-21 3వ త్రైమాసికంలో తిరిగి బలమైన సానుకూల వృద్ధి పథంలోకి రాగలదని** ఆర్బీఐ అంచనా.
- **ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి డిమాండ్ పెరుగుదల ఒక్కటేగాక ఆర్థిక వృద్ధి కూడా కారణమని ప్రముఖ ఆర్థికవేత్తల స్పష్టీకరణ.**

# ఆత్మనిర్భర్ భారత్ అభియాస్ 1.0- కొన్ని కీలకాంశాలలో ప్రగతి (1/3)

**ఒకే దేశం – ఒకే రేషన్ కార్డు:**

- **అంతర్రాష్ట్ర బదిలీ:** 2020 సెప్టెంబరు 1నుంచి అమలు; ఇప్పటిదాకా రేషన్ కార్డుల **జాతీయ బదిలీ** కిందకు **28 రాష్ట్రాలు/ యూటీలు**
- మొత్తం **68.6 కోట్ల** లబ్ధిదారులు ఈ 28 రాష్ట్రాలు/యూటీలలోగల ఎక్కడి చౌకధరల దుకాణాల్లో ఎందులోనైనా తమ రేషన్ సరుకులు తీసుకునే వీలు.
- ఈ 28 రాష్ట్రాలు/యూటీల పరిధిలోనూ **అంతర్గత బదిలీ** వెసులుబాటు కల్పన; నెలవారీగా దాదాపు **1.5 కోట్ల** లావాదేవీలు

**పీఎం వీధి వర్తకుల ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వానిధి):**

- స్వీకరించిన దరఖాస్తులు26.62 లక్షలు
- మొత్తం 13.78 రుణ ఖాతాల కింద రూ.1373.33 కోట్లు మంజూరు.

**వలస కార్మికుల కోసం పోర్టల్ ఏర్పాటు సన్నాహాలు ప్రారంభం**

# ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ 1.0- కొన్ని కీలకాంశాలలో ప్రగతి (2/3)

- **<u>కిసాన్ క్రెడిట్ కార్డులద్వారా2.5 కోట్లమంది రైతులకు రుణ సహాయం:</u>** ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులు 183.14 లక్షలు; వీరిలో అర్హులైన 157.44 లక్షలమంది రైతులకు బ్యాంకులద్వారా కేసీసీ జారీ; అలాగే రెండు దశల్లో రూ.1,43,262 కోట్ల పరిమితి మేర రుణ మంజూరు.

- **<u>ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై):</u>** మొత్తం 21 రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు; మొత్తం వ్యయం కింద **రూ.1,681.32 కోట్లు** మంజూరు.

- **<u>నాబార్డ్ ద్వారా రైతులకు అదనపు అత్యవసర నిర్వహణ మూలధన నిధి:</u>** ఈ ప్రత్యేక సదుపాయంద్వారా రూ.25,000 కోట్లు పంపిణీ

# ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ 1.0- కొన్ని కీలకాంశాలలో ప్రగతి (3/3)

- **ఈసీఎల్‌జీఎస్ 1.0:**
  - మొత్తం 61 లక్షల మంది రుణ గ్రహీతలకు రూ.2.05 లక్షల కోట్లు మంజూరు.
  - పంపిణీ చేసిన మొత్తం రూ.1.52 లక్షల కోట్లు.

- **పాక్షిక రుణహామీ పథకం 2.0:** పర్చేజ్ ఆఫ్ పోర్ట్‌ఫోలియో కింద ప్రభుత్వరంగ బ్యాంకుల (పీఎస్‌బీలు)లు ఆమోదించిన మొత్తం రూ.26,889 కోట్లు.

- **ఎస్‌బీఎఫ్‌సీ/హెచ్‌ఎఫ్‌సీల కోసం ప్రత్యేక ద్రవ్యలభ్యత పథకం:** పంపిణీచేసిన మొత్తం రూ.7227 కోట్లు.

- **డిస్కంలకు ద్రవ్యలభ్యత సహాయం:** Rs. మొత్తం 17 రాష్ట్రాలు/యూటీలకు రూ.1,18,273 కోట్ల విలువైన రుణాలు మంజూరు; ఇందులో 11 రాష్ట్రాలు/యూటీలకు రూ.31,136 కోట్లు ఇప్పటికే పంపిణీ/విడుదల.

# ఆత్మనిర్భర్ భారత్ 2.0 - ప్రగతి

- ఈ పథకంకింద అక్టోబరు 12వ తేదీన ప్రకటనలు చేయబడ్డాయి.
- పండుగ అడ్వాన్సు వితరణ ప్రారంభం- ఎస్‌బీఐ ఉత్సవ్ కార్డుల పంపిణీ
- ఎల్టీసీ వోచరు పథకాలకు శ్రీకారం
- రహదారి రవాణా, రక్షణ మంత్రిత్వ శాఖలకు అదనపు మూలధన వ్యయం కింద రూ.25,000 కోట్లు విడుదల.
- మూలధన వ్యయం కోసం 11 రాష్ట్రాలకు వడ్డీరహిత రుణం కింద రూ.3,621 కోట్లు మంజూరు.

# ఆత్మనిర్భర్ భారత్ 3.0

# 1. ఉపాధి సృష్టికి ఉత్తేజం

# ఆత్మనిర్భర్ భారత్ ఉపాధి కల్పన పథకం (1/3)

- కొత్త ఉపాధి కల్పనకు ప్రోత్సాహం, క్రమబద్ధీకరణ కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన ప్రోత్సాహక పథకం (పీఎంఆర్పీవై) 31.3.2019వరకు అమలు చేయబడింది.
- పీంఎఆర్పీవై కింద 1,52,899 సంస్థలకు రూ.8,300 కోట్ల మేర ప్రయోజనం కల్పించగా, 1,21,69,960 మంది లబ్ధిపొందారు.
- కోవిడ్ నుంచి కోలుకునే దశలో కొత్త ఉపాధి అవకాశాల సృష్టిని ప్రోత్సహించేందుకు **"ఆత్మనిర్భర్ భారత్ ఉపాధి కల్పన పథకం" పేరిట కొత్త పథకం ప్రారంభించబడింది.**
- **ఈ పథకం కింద లబ్ధిదారులు (కొత్త ఉద్యోగులు):-**
  - ఈపీఎఫ్ఓలో నమోదైన సంస్థలలో రూ.15,000కన్నా తక్కువ వేతనంతో నియమితులైన ప్రతి కొత్త ఉద్యోగి.
  - ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) చందాదారులుగా ఉండి, రూ.15,000 కన్నా తక్కువ వేతనం పొందుతూ కోవిడ్ మహమ్మారి కారణంగా 01.03.2020 నుంచి 30.09.2020 మధ్య ఉద్యోగం కోల్పోయి 01.102020న లేదా ఆ తర్వాత కొత్త ఉద్యోగంలో చేరినవారు.

# ఆత్మనిర్భర్ భారత్ ఉపాధి కల్పన పథకం
# ఉద్యోగాలిచ్చే సంస్థలకు అర్హత ప్రమాణాలు (2/3)

1. ఈపీఎఫ్‌వోలో నమోదై ఉండి, 2020 సెప్టెంబరు నాటికి ఉద్యోగుల రిఫరెన్స్ బేస్‌తో పోలిస్తే కిందివిధంగా కొత్త ఉద్యోగులను చేర్చుకున్న సంస్థలు:

- రిఫరెన్స్ బేస్ ఉద్యోగుల సంఖ్య 50 మంది అంతకన్నా తక్కువగా ఉన్న పక్షంలో **కనీసం ఇద్దరు కొత్తవారికి** ఉద్యోగాలిచ్చి ఉండాలి.
- రిఫరెన్స్ బేస్ ఉద్యోగుల సంఖ్య 50 మందికన్నా ఎక్కువగా ఉన్న పక్షంలో **కనీసం ఐదుగురు కొత్తవారికి** ఉద్యోగాలిచ్చి ఉండాలి.

2. పథకం ప్రారంభమైన తర్వాత ఈపీఎఫ్‌లో నమోదైన సంస్థలు కొత్త ఉద్యోగులందరికీ సంబంధించి రాయితీ పొందుతాయి.

3. ఈ పథకం 20201 జూన్ 30వ తేదీదాకా అమలులో ఉంటుంది.

# ఆత్మనిర్భర్ భారత్ ఉపాధి కల్పన పథకం
# కేంద్ర ప్రభుత్వం నుంచి రాయితీ మద్దతు (3/3)

1. కింది ప్రమాణాల మేరకు 01.10.2020న ఆ తర్వాత అర్హులైన కొత్త ఉద్యోగుల నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం  రెండేళ్లపాటు రాయితీ ఇస్తుంది:

   - **1000 మంది ఉద్యోగులను నియమించే సంస్థలు:** ఉద్యోగుల వాటా (వేతనంలో 12%), యాజమాన్యం వాటా (వేతనంలో 12%) మొత్తంమీద వేతనంలో 24 శాతం.

   - **1000 మందికన్నా అధికంగా ఉద్యోగులను నియమించే సంస్థలు:** ఉద్యోగుల వంతు భవిష్యనిధి వాటా (వేతనంలో 12% ఈపీఎఫ్) మాత్రమే.

2. అర్హతగల కొత్త ఉద్యోగి ఆధార్ (యూఏఎన్) అనుసంధాన ఈపీఎఫ్‌వో ఖాతాలో రాయితీ మద్దతు మొత్తం ముందుగానే జమ చేయబడుతుంది.

# 2. రూ. 3లక్షల కోట్ల ప్రస్తుత అత్యవసర రుణ హామీ పథకం (ఈసిఎల్జిఎస్ 1.0) (1/2)

- ఆత్మనిర్భర భారత్ అభియాన్ లో భాగంగా చేసిన ప్రకటన
- ఈ పథకాన్ని 2021 మర్చి 31 వరకు పొడిగింపు
- కోలాటరల్ అవసరం లేని పూర్తి హామీ
- 29.2.2020 నాటికి రూ. 50 కోట్ల వరకు క్రెడిట్ బకాయి, వార్షిక టర్నోవర్ రూ. 250 కోట్ల వరకు ఉన్న సంస్థలకు ఆ బకాయిల్లో 20% రుణాలు, ఇవి 29.2.2020 నాటికి 60 రోజుల వరకు ఉన్నపై ఉండాలి.
- అర్హత కలిగిన సంస్థలు - ఎంఎస్ఎంఈ యూనిట్లు, వ్యాపార సంస్థలు, వ్యాపార ప్రయోజనాల కోసం వ్యక్తిగత రుణాలు మరియు ముద్రా రుణగ్రహీతలు
- 12.11.2020 నాటికి నవీకరించిన పథకాలు
  61 లక్షల మంది రుణగ్రహీతలకు రూ 2.05 లక్షల కోట్లు మంజూరు

  రూ. 1.52 లక్షల కోట్లు పంపిణీ

# 2 .ఈసిఎల్జీఎస్ 2.0 ప్రారంభం:ఒత్తిడికి గురైన రంగాలకు రుణ భరోసా (2/2)

- పరిమితి విధించిన వడ్డీ రేట్ల వద్ద 100% హామీ ఇచ్చిన కోలాటరల్ అవసరం లేని అదనపు రుణం కోసం ఈ కింద పేర్కొన్నట్టు పథకాన్ని ఉపయోగించుకోవచ్చు :—
  - ✓ కామత్ కమిటీ గుర్తించిన, 29.2.2020 నాటికి రూ.50 కోట్లు నుండి రూ.500 కోట్ల వరకు రుణ బకాయిలున్న 26 ఒత్తిడికి గురైన రంగాలకు చెందిన సంస్థలు, ఆరోగ్య రంగానికి చెందిన సంస్థలు .
  - ✓ గతంలో ఈ పథకం వర్తించిన రూ.50 కోట్ల వరకు బకాయిలు ఉన్న సంస్థలు.
  - ✓ వార్షిక టర్నోవర్ కి గరిష్ఠ పరిమితి లేదు
  - ✓ 29.2.2020 నాటికి ముందు 30 రోజుల వరకు గడువు (ఎస్ఎంఏ 0) ఉన్న సంస్థలు
  - ✓ 29.02.2020 నాటికి ఉన్న బకాయిలపై 20% వరకు అదనపు రుణం
- అసలు (ప్రిన్సిపల్) తిరిగి చెల్లించడంపై ఒక సంవత్సరం తాత్కాలిక నిషేధంతో సహా ఈసిఎల్జీఎస్ 2.0 కింద అదనపు క్రెడిట్ కాలపరిమితి 5 సంవత్సరాలు,
- 31.3.2021 వరకు పథకం అందుబాటులో ఉంటుంది
- ఇసిఎల్‌జిఎస్ 2.0, సంస్థలకు ఉపాధిని కొనసాగించడానికి మరియు బాధ్యతలను తీర్చడంలో సహాయపడటం ద్వారా ఒత్తిడికి గురైన రంగాలకు అవసరమైన ఉపశమనాన్ని అందిస్తుంది. అర్హత కలిగిన సంస్థలకు వస్తువులు మరియు సేవలను అందించే ఎంఎస్ఎంఈ రంగానికి కూడా ప్రయోజనం ఉంటుంది

# 3. ఆత్మనిర్భర్ కి రూ.1.46 లక్షల కోట్ల ఊతం తయారీలో 10 ఛాంపియన్ రంగాలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు

- కింద పేర్కొన్న విధంగా కేంద్ర ప్రభుత్వం 3 రంగాలలో రూ.51,355 కోట్ల పిఎల్ఐ పథకాలకు ఆమోదం :
  - రూ.40,995 కోట్ల వ్యయంతో మొబైల్ తయారీ, నిర్దిష్ట ఎలక్ట్రానిక్ వస్తువులు ;
  - రూ. 6,940 కోట్ల వ్యయంతో కూడిన క్రిటికల్ కీ స్టార్టింగ్ మెటీరియల్స్ (కెఎస్ఎమ్), డ్రగ్ ఇంటర్మీడియట్స్ మరియు యాక్టివ్ ఫార్మాస్యూటికల్స్ అవసరాలు(ఎపిఐ)
  - రూ.3,420 కోట్ల ఖర్చుతో వైద్య పరికరాల తయారీ .
- దేశీయ తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచేందుకు మరో 10 ఛాంపియన్ రంగాలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం వర్తింపు.
- ఇది ఆర్థిక వృద్ధికి, స్థానిక ఉద్యోగాలకు ముఖ్యమైన ఊతం ఇస్తుందని భావిస్తున్నారు.

# ఇది ఆర్థిక వృద్ధికి, స్థానిక ఉద్యోగాలకు  ముఖ్యమైన ఊతం ఇస్తుందని భావిస్తున్నారు.

ఈ కింది రంగాలకు కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం ప్రారంభించనుంది

| **రంగం** | **కొత్త పిఎల్ఐపై ఖర్చు అంచనా (రూ.కోట్లలో)** |
|---|---|
| అడ్వాన్స్ సెల్ కెమిస్ట్రీ బాటరీ | 18,100 |
| ఎలక్ట్రానిక్/టెక్నాలజీ ఉత్పత్తులు | 5,000 |
| ఆటోమొబైల్స్ / ఆటో భాగాలు | 57,042 |
| ఫార్మస్యూటికల్స్ ఔషధాలు | 15,000 |
| టెలికాం మరియు నెట్ వర్కింగ్ ఉత్పత్తులు | 12,195 |
| జౌళీ ఉత్పత్తులు | 10,683 |
| ఆహార ఉత్పత్తులు | 10,900 |
| అధిక సామర్థ్యం గల సౌర పివి మాడ్యుళ్ళు | 4,500 |
| తెలుపు వస్తువులు (ఏసీలు, ఎల్ఈడి లు) | 6,238 |
| స్పెషాలిటీ స్టీల్ | 6,322 |
| **మొత్తం** | **1,45,980** |

# 4. పీఎం ఆవాస్ యోజన (పీఎంఏవై) - పట్టణ కి రూ. 18,000 కోట్ల అదనపు వ్యయం

- గృహనిర్మాణం, స్థిరాస్తి రంగాల పునరుజ్జీవనం కోసం గత కొన్ని నెలలుగా అనేక చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలు ఈ రంగం చక్కగా పునరుద్ధరణ అయ్యేలా దోహదపడ్డాయి. (స్వామిహ్ - 135 ప్రాజెక్టులు రూ.13,200 కోట్లతో ఆమోదించబడ్డాయి. దీని ఫలితంగా 87,000 ఇళ్ళు / ఫ్లాట్లు పూర్తవుతాయి)

- అయితే ఉపాధి అవకాశాలు పెరిగేందుకు ఈ రంగంలో ఇంకా కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

- అదనపు కేటాయింపులు మరియు అదనపు బడ్జెట్ వనరుల ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ (పిఎంఎవై-యు) కోసం 2020-21 బడ్జెట్ అంచనాలపై రూ .18,000 కోట్లు ఇవ్వబడతాయి.

- దీని వల్ల 12 లక్షల ఇళ్లనిర్మాణం ప్రారంభించడమే కాకుండా, 18 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయవచ్చు.

- అదనపు ఉద్యోగాలు అంచనా -78 లక్షలు, ఉక్కు – 25 ఎల్ఎంటి, సిమెంట్ – 131 ఎల్ఎంటి

# 5. నిర్మాణం మరియు మౌలిక సదుపాయాలకు చేయూత - ప్రభుత్వ టెండర్లపై ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎమ్‌డి) మరియు పెరఫార్మెన్సు సెక్యూరిటీ లో సడలింపు

- కాంట్రాక్టులపై పెరఫార్మెన్సు సెక్యూరిటీని 5 నుండి 10% బదులు 3%కి తగ్గింపు

- వివాద రహితమైన ప్రస్తుత పనులు జరుగుతున్న కాంట్రాక్టులకు పొడిగింపు
  - ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా విస్తరణ .
  - రాష్ట్రాలు కూడా దీనిని అనుసరించేలా ప్రోత్సాహం

- టెండర్లకు ఈఎండి అవసరం లేదు. దీని బదులు బిడ్ సెక్యూరిటీ డిక్లరేషన్

- సాధారణ ఆర్థిక నిబంధనల కింద 31.12.2021 వరకు సడలింపులు ఉంటాయి

- మూలధనం మరియు బిజి ఖర్చును తగ్గించడం ద్వారా కాంట్రాక్టర్లకు ఉపశమనం ఇస్తుంది

# 6. నివాస రియల్ ఎస్టేట్ డిమాండుకు ప్రోత్సాహం డెవలపర్లకు, గృహ కొనుగోలుదారులకు ఆదాయపు పన్ను ఉపశమనం

- ఆర్థిక మందగమనం గృహాల ధరలు తగ్గడానికి దారితీసింది
- ప్రస్తుతం ఐ.టి. చట్టం, సెక్షన్-43 సి.ఎ. సర్కిల్ ధర మరియు ఒప్పంద విలువ మధ్య వ్యత్యాసాన్ని 10 శాతానికి పరిమితం చేస్తుంది - ధరలు వాస్తవానికి దీని కంటే తక్కువగా ఉండవచ్చు.
- **2 కోట్ల రూపాయల వరకు విలువైన నివాస గృహాల ప్రాథమిక అమ్మకం కోసం ప్రకటించిన తేదీ నుండి 2021 జూన్, 30వ తేదీ వరకు ఈ వ్యత్యాసాన్ని (సెక్షన్ 43 సి.ఎ. కింద) 10 శాతం నుండి 20 శాతానికి పెంచాలని నిర్ణయించబడింది.**
- **ఈ కాలానికి ఐటి చట్టం సెక్షన్ 56 (2) (x) కింద ఈ గృహాల కొనుగోలుదారులకు 20 శాతం వరకు పర్యవసాన ఉపశమనం అనుమతించబడుతుంది.**
- ఐటి చట్టానికి అవసరమైన సవరణను సకాలంలో ప్రతిపాదించనున్నారు.
- గృహ కొనుగోలుదారులు మరియు డెవలపర్లు ఎదుర్కొంటున్న కష్టాలు ఈచర్య వల్ల తగ్గుతాయి. అమ్ముడుపోనిఆస్తులను విక్రయించడానికి ఇది సహాయపడుతుంది.

# 7. ఇన్ఫ్రా రుణాల ఆర్ధిక సహాయం కోసం 1.10 లక్షల కోట్ల రూపాయల వేదిక -

# ఎస్.ఐ.ఐ.ఎఫ్. రుణ వేదికలో 6000 కోట్ల రూపాయల మేర ఈక్విటీ చేరిక

- దిగువ నిధులు, ప్లాట్ ఫారమ్‌లు మరియు ఆపరేటింగ్ కంపెనీలలో మూడు ఎన్.ఐ.ఐ.ఎఫ్. ఫండ్ లు చేసిన వాస్తవ పెట్టుబడులు 9,676 కోట్ల రూపాయలు.
- ఎం.బి.ఎఫ్.సి. ఇన్ఫ్రా డెట్ ఫండ్ మరియు ఎం.బి.ఎఫ్.సి. ఇన్ఫ్రా ఫైనాన్స్ కంపెనీలతో కూడిన ఒక **ఋణ వేదిక** ను ఎన్.ఐ.ఐ.ఎఫ్. వ్యూహాత్మక అవకాశాల నిధి ఏర్పాటు చేసింది.
- ఈ వేదికలో 8000 కోట్ల రూపాయల లోన్ బుక్కు ఉంది మరియు 10,000 కోట్ల రూపాయల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉంది.
- ఎన్.ఐ.ఐ.ఎఫ్. ఏ.ఐ.ఎఫ్.ఎల్. (ఏ.ఏ. రేటింగ్) మరియు ఐ.ఎఫ్.ఎల్. (ఏ.ఏ.ఏ. రేటింగ్) ప్రాజెక్టు బాండ్లతో సహా మార్కెట్ నుండి 95,000 కోట్ల రూపాయల మేర రుణాన్ని సేకరిస్తాయి.
- 2025 నాటికి, దాదాపు 110,000 కోట్ల భారతీయ రూపాయల మేర ఇన్ఫ్రా ప్రాజెక్టు ఆర్ధిక సహాయాన్ని అందిస్తుంది.
- ఎన్.ఐ.ఐ.ఎఫ్. ఇప్పటికే ఈ వేదిక ఈక్విటీ లో దాదాపు 2000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టింది.
- **ప్రభుత్వం ఈక్విటీగా 6000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టనుంది.**
- మిగిలిన ఈక్విటీని ప్రయివేటుపెట్టుబడిదారుల నుండి సేకరిస్తారు.

# 8. వ్యవసాయానికి మద్దతు
# సబ్సిడీ ఎరువుల కోసం 65,000 కోట్ల రూపాయలు

- ఎరువుల వాడకం 2019-20 లో 571 లక్షల మెట్రిక్ టన్నుల వాస్తవ వినియోగం కంటే 17.8 శాతం పెరిగినట్లు అంచనా. వర్షాలు సమృద్ధిగా కురిసిన కారణంగానూ, విత్తిన విస్తీర్ణంలో పెరుగుదల కారణంగానూ ఎరువుల వినియోగం పెరిగింది.

- 2016-17 లో 499 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఎరువుల వినియోగం 2020-21 లో 673 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగే అవకాశం ఉంది.

- సబ్సిడీ రేటుతో ఎరువుల సరఫరా పెరగడం వల్ల 140 మిలియన్ల మంది రైతులు లబ్ది పొందుతారు.

- రాబోయే పంట సీజన్లో సమృద్ధిగా ఎరువులు సకాలంలో లభ్యమయ్యేలా చూసేందుకు 65,000 కోట్ల రూపాయలు అందిస్తున్నారు.

# 9. గ్రామీణ ఉపాధికి ప్రోత్సాహం - ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ యోజన కింద పెంచిన వ్యయాలు

- 116 జిల్లాల్లో ప్రధాని గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ యోజన కూడా పురోగతిలో ఉంది. ఇప్పటి వరకు 37,543 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.
- ఎమ్.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ; పి.ఎమ్.జి.ఎస్.వై. మొదలైన వివిధ పథకాలను పి.ఎమ్.జి.కే.ఆర్.వై. సమర్థవంతంగా అనుసంధానం చేస్తోంది.
- 2020-21 సంవత్సరం బడ్జెట్‌లో, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. పథకానికి 61,500 కోట్ల రూపాయలు కేటాయించారు.
- ఆత్మ నిర్భర్ భారత్ 1.0 లో అదనంగా 40,000 కోట్ల రూపాయలు కేటాయించారు.
- ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. కింద, ఇంతవరకు, 73,504 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది, 251 కోట్ల వ్యక్తి-పని దినాల ఉపాధి లభించింది.
- **ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ యోజనకు అదనంగా 10,000 కోట్ల రూపాయలు సమకూర్చనున్నారు.**
- ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని వేగవంతం చేస్తుంది.

# 10. ప్రాజెక్టు ఎగుమతులకు ప్రోత్సాహం - లైన్స్ ఆఫ్ క్రెడిట్ కోసం ఎక్సిమ్ బ్యాంకుకు 3000 కోట్ల రూపాయలు :

- ఐడియాస్ పథకం కింద అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయంగా ఎగ్జిమ్ బ్యాంక్ భారత ప్రభుత్వం తరపున లైన్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) ని విస్తరించింది.

- ఎల్.ఓ.సి. విలువలో 75 శాతం విలువను దిగుమతి చేసుకోవాలని గ్రహీత దేశాలను ఆదేశించడం ద్వారా భారతీయ ఎగుమతులకు ప్రోత్సాహం

- వీటిలో రైల్వేలు, విద్యుత్తు, ప్రసారం, రహదార్లు మరియు రవాణా, ఆటో మరియు ఆటో విడి భాగాలు, చక్కెర ప్రాజెక్టులు మొదలైన వాటికి మద్దతు ఉన్న ప్రాజెక్టులు ఉన్నాయి.

- ఇంతవరకు, 811 ఎగుమతి ఒప్పందాలకు, మొత్తం 10.50 బిలియన్ అమెరికా డాలర్లు ఎల్.ఓ.సి. ల క్రింద నిధులు సమకూర్చడం జరిగింది.

- **ఐడియాస్ పథకం కింద లైన్స్ ఆఫ్ క్రెడిట్ ద్వారా ప్రాజెక్టు ఎగుమతులను ప్రోత్సహించడానికి 3,000 కోట్ల రూపాయలను ఎక్సిమ్ బ్యాంకు కు విడుదల చేయనున్నారు.**

# 11. మూలధన మరియు పారిశ్రామిక ఉద్దీపన :

- మూలధన మరియు పారిశ్రామిక వ్యయాల కోసం 10,200 కోట్ల రూపాయల మేర అదనపు బడ్జెట్ వ్యయం అందించబడుతుంది
  - దేశీయ రక్షణ పరికరాలు
  - పారిశ్రామిక ప్రోత్సాహకాలు
  - పారిశ్రామిక మౌలిక సదుపాయాలు
  - పర్యావరణ హితమైన విద్యుత్తు

# 12. కోవిడ్ టీకా అభివృద్ధికి ఆర్ & డి. గ్రాంటు

- భారతీయ కోవిడ్ టీకా పరిశోధన మరియు అభివృద్ధి కోసం కోవిడ్ సురక్షా మిషన్ కింద బయో టెక్నాలజీ విభాగానికి 900 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

# మూలధనంతో సహా అదనపు వ్యయం వివరాలు

| | |
|---|---|
| అందరికీ గృహాలు - పి.ఎమ్.ఏ.వై-యు. | Rs. 18,000 కోట్ల రూపాయలు |
| గ్రామీణ ఉపాధికి ప్రోత్సాహం | Rs.10,000 కోట్ల రూపాయలు |
| కోవిడ్ సురక్ష కు ఆర్ & డి గ్రాంటు - భారతీయ టీకా అభివృద్ధి | Rs. 900 కోట్ల రూపాయలు |
| పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు మరియు దేశీయ రక్షణ సామగ్రి | Rs.10,200 కోట్ల రూపాయలు |
| ప్రాజెక్టు ఎగుమతులకు ప్రోత్సాహం - ఎక్సిమ్ బ్యాంకుకు మద్దతు | Rs.3,000 కోట్ల రూపాయలు |
| స్వావలంబన తయారీ కి ప్రోత్సాహం - ఉత్పత్తితో అనుసంధానమైన ప్రోత్సాహకాలు | Rs 1,45,980 కోట్ల రూపాయలు |
| వ్యవసాయానికి మద్దత్తు - ఎరువుల రాయితీ | Rs. 65,000 కోట్ల రూపాయలు |
| మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహం - ఎన్.ఐ.ఐ.ఎఫ్. రుణ పి.ఎఫ్. లో ఈక్విటీ చేరిక | Rs 6000 కోట్ల రూపాయలు |
| స్వావలంబన భారత ఉపాధి పథకం (మొత్తం 36,000 కోట్ల రూపాయలు) | Rs 6,000 కోట్ల రూపాయలు |
| **మొత్తం** | **Rs 2,65,080** కోట్ల రూపాయలు |

## ఇప్పటి వరకు ప్రకటించిన ఉద్దీపన చర్యల వివరాలు :

| క్రమ సంఖ్య | అంశం | రూపాయలు కోట్లలో |
|---|---|---|
| 1. | ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీ (పి.ఎమ్.జి.కె.పి) + | 1,92,800 |
| 2. | ఆత్మ నిర్భర్ భరత్ అభియాన్ 1.0 | 11,02,650 |
| 3. | పి.ఎమ్.జి.కె.పి అన్న యోజన - జులై నుండి నవంబర్ వరకు 5 నెలల పొడిగింపు | 82,911 |
| 4. | ఆత్మ నిర్భర్ అభియాన్ 2.0 (అక్టోబర్, 12వ తేదీ) | 73,000 |
| **5.** | **ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ 3.0** | **2,65,080** |
| 6. | 2020 అక్టోబర్ 31వ తేదీ వరకు ఆర్.బి.ఐ. ప్రకటించిన చర్యలు | 12,71,200 |
| **Total** | | **29,87,641** |



# ధన్యవాదాలు